

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి



మాట్లాడుతున్న హెచ్‌ఎం శ్రీనివాస్

**పెద్దేముల్, జూన్ 25, ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని హెచ్‌ఎం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మాదక ద్రవ్యాలవ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు గ్రామంలో ప్రధాన వీదుల గుండా ర్యాలీనిర్వహించి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను వినియోగించి జీవితాలనునాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్, గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆరోగ్యాలను పాడుచేసుకోవద్దని అన్నారు. డ్రగ్స్ వినియోగంవల్ల శరీరంలో శక్తి తగ్గి మంచి భవిషత్తును కోల్పోతారని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతిఒక్కరు భాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనందం, ఆంజనేయులు, అశోక్, ఎల్,శ్రీనివాస్, సుధాకర్, మోహన్, శేఖర్, యు.నిర్మల, విజయలక్ష్మి, సంగీత, యాదయ్య, యం.నిర్మల, సురేఖ, అంజుం, నాజియా, పీఈటి క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తూంకుంట మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఎంఎన్ఆర్ జ్యోతి

### -బదిలీ అయిన కమిషనర్ ఆర్.వెంకటగోపాల్

**శామీర్‌పేట, జూన్ 25, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఎంఎన్ఆర్ జ్యోతి నియమితులయ్యారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి పలువురు మున్సిపాల్టీల కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో భాగంగా తూంకుంట మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్.వెంకట గోపాల్ బదిలీ అయ్యారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఎంఎన్ఆర్ జ్యోతి నియమితులు అయ్యారు. ఆమె టిఎస్‌బిపాస్ విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది తూంకుంట మున్సిపల్ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇక తూంకుంట మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్.వెంకటగోపాల్ బదిలీ కావటంతో ఆయన స్థానంలో తూంకుంట నూతన కమిషనర్‌గా నియమితులైన ఎంఎన్ఆర్ జ్యోతి ఇక బాధ్యతలు చేపట్టనున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి

### రాష్ట్ర విద్యా శాఖ కమిటీ సభ్యురాలు జ్యోత్స్న శివా రెడ్డి



కిష్టాపూర్‌లోని పాఠశాలను సందర్శించిన రాష్ట్ర విద్యా శాఖ కమిటీ సభ్యురాలు జ్యోత్స్న శివా రెడ్డి

**మేడ్చల్, జూన్ 25, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యాశాఖ కమిటీ సభ్యురాలు జ్యోత్స్న శివా రెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి కిష్టాపూర్‌లోని గ్రామ ప్రాథమిక పాఠశాల, గురుకుల పాఠశాలను బుధవారం జ్యోత్స్న శివారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడుతున్నదని తెలిపారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని గతంలో మూసివేసిన పాఠశాలలను తిరిగి తెరిపించి మారుమూల గ్రామాల్లో సైతం నాణ్యమైన విద్యను అందించేందుకు సీఎం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి శంకరయ్య, ప్రధానోపాధ్యాయుడు రమేశ్ నాయుడు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ త్రిసభ్య కమిటీ సభ్యుడు నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సుదర్శన్ రెడ్డి, రాకేష్, శ్రీకాంత్, యాదయ్య, సత్యనారాయణ రెడ్డి, ప్రభు, రామదాసు, సుధాకర్, మహేశ్, రంజిత్ రెడ్డి, శంకర్, మండల విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఓటి పోలీసులు దాడి ...విత్తనాలు సీజ్

**రంగారెడ్డి అర్బన్,జూన్25, ప్రభాతవార్త:-**



రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలంలోని అదీకృత విత్తన షాపులపై రాచకొండ కమిషనరేట్ పరిధిలోని జిల్లా ఎస్ఓటి బృందం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా మాడుగులల్లోని శ్రీ బాలాజీ ట్రేడర్స్ ఆగ్రో రైతు సేవా కేంద్రము, అప్పారెడ్డిపల్లి లోని శ్రీ మహేంద్ర ఫెర్టిలైజర్స్ తదితర షాపులలో తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా విత్తనాలకు సంబంధించిన ఇన్వాయిస్లు బిల్లులు రసీదులు స్టాకులను పరిశీలించారు. విత్తనాలకు సంబంధించిన సోర్స్ సర్టిఫికెట్స్ లేని కారణంగా 1,62, 502 రూపాయల విలువగల విత్తనాలను స్టాప్ సేల్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు కె పద్మజ ,విత్తన ధ్రువీకరణ అధికారిని లావణ్య ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ ఓ టి ముదస్సిర్ అలీ, మండల వ్యవసాయ అధికారిని అరుణకుమారి, డీలర్లు జహంగీర్, మహేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో కాలం చెల్లిన పాల ప్యాకెట్లు

### - ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు

### -ఆనారోగ్యానికి గురవుతున్న గర్బిణీలు, బాలెంతలు




నర్సాపూర్ గ్రామంలోని అంగాన్‌వాడీ కేంద్రంలో గడువు అయిపోయిన పాలప్యాకెట్లు

**ధారూర్ ,జూన్ 25,ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని నర్సాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలోని కుళ్లిన కోడిగుడ్లు, గడువు ముగిసిన పాల ప్యాకెట్లు, దర్శనమిస్తున్నాయి. 2024, ఆక్టోబరు,04న, తయ్యారైన ఈ పాల ప్యాకెట్లు 2025, ఏప్రిల్ 02,వ తేది వరకు మాత్రమే వినియోగించాలని ముద్రించి ఉండగా అంగన్‌వాడీ టీచార్ దీనిని పట్టించుకోకుండా సరఫరా చేయడంపై అవేదన వ్యక్తవ చేస్తున్నారు. చిన్నారులకు ఇటువంటి పాల ప్యాకెట్లు సరఫరా చేస్తారా? అని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల అలసత్వం....**

అంగాన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి సమస్యలను గుర్తించాల్సిన మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులైన డీడబ్లూఓలు, సీడీపీవోల పర్యవేక్షణ లోపం కుడా ఈ సమస్యకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కాంట్రాక్టర్లుతో చేసుకున్న ఒప్పందాలను సరిగా అమలు చేయకపోవడం వంటివి ఇలాంటి పరిస్థితుల కు దారితీస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు స్పందించి అంగాన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే పాల ప్యాకెట్లుతో పాటు నిత్యావసరాలను తనిఖీ చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## రెవెన్యూ సదస్సు దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి ప్రతినిధి, హైదరాబాద్, జూన్25, ప్రభాతవార్త:-**

భూ భారతి చట్టంలోని నిబంధనల మేరకు రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆర్డిఓలు, తహసీల్దార్లను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత ఆర్డీఓలు, తహశీల్దార్లతో భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిజమైన వ్యక్తులకు న్యాయం చేయాలన్నారు. కోర్టు కేసులు ఏమైనా ఉన్నాయో తెలుసుకుని, ఒకవేళ కోర్టు ఆర్డర్ ఉంటే పట్టాదార్ పాసు పుస్తకాలు ఇవ్వరాదని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ స్థలాలను గుర్తించి బోర్డులు, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రణాళికతో రెవెన్యూ సదస్సులలో వచ్చిన 21వేల దరఖాస్తులను జూలై 10వ తేదీ వరకు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ సంగీత, కలెక్టరేట్ సూపరిటెండెంట్స్, ఆర్డిఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:**

నిరుపేద కుటుంబానికి స్వంత ఇంటి కళ నెరవేర్చే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఎంపిడిఓలు అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఎన్ని గ్రౌన్డింగ్ అయినవి, ఎన్ని మార్కవుట్ అయినవి ఎప్పటి వరకు పూర్తి చేస్తారని అన్ని మండలాల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబందించి మొదటి విడత, రెండో విడత నిర్మాణ పనులను అధికారులు జాగ్రత్తగా పరిశీలించి, 75శాతం పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదేవిదంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండాలని, ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, ఆరోగ్య కేంద్రాలలో మిగిలిపోయిన మరమ్మత్తు పనులు త్వరలో పూర్తి చేసేలా శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అదేవిదంగా జిల్లాలో గుర్తించిన పాఠశాలల్లో మరమత్తు పనులు పూర్తి చేయాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందకు సిద్దంగా ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానా యక్, సుధీర్, డిఆర్‌డిఎ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఎంఅండ్ హెచ్ఓ వెంకటరావణ, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్,

## గంజాయి విక్రేత పట్టివేత

### - 1.5కిలోల గంజాయి స్వాధీనం

### - వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: :**

వికారాబద్ జిల్లా తాండూరులో గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తి నుండి 1.5కిలోల గంజాయి స్వాదీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మీడియాకు వెల్లడించారు. ఇందకు సంబందించి జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎండి అన్వర్‌పాషా, తాండూరు ఎస్‌హెచ్ఓ సంతోష్‌కుమార్‌కు అందిన నమ్మదగిని సమాచారం మేరకు బుధవారం సిబ్బందతో కలిసి తాండూరు పట్టణంలోని విలియమూన్ చౌరస్తాలో తనిఖిలు నిర్వహించారు. ఈ క్రమంలో తాండూరు పట్టణం సీతారాంపేట్‌కు చెందిన మొహమ్మద్ రఫీక్ ఓ గోనెసంచి వేసుకొని అనుమానాస్పదంగా కనిపించడంతో అప్రమత్తమైన పోలీసులు రఫీక్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. అతని వద్ద తనిఖీ చేయగా సుమారు 1.5 కిలోల గంజాయి లభించిందని, గంజాయి విలువ సుమారు రూ.30వేలు ఉంటుందని తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి హెచ్చరించారు. కేసును విజయవంతంగా చేదించిన జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎండి అన్వర్‌పాషా, తాండూరు ఎస్‌హెచ్ఓ సంతోష్‌కుమార్‌తో పాటు తాండూరు పోలీసు సిబ్బందిని ఎస్పి అభినందించారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత...



**చేవెళ్ల, జూన్ 25, ప్రభాతవార్త:**

మొయినాబాద్ మండల పరిధిలోని తోల్ కట్ట గ్రామంలో సాగుతున్న క్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్ మాట్లాడుతూ.. తొల్ కట్ట గ్రామ పరిధిలోని సర్వే నెం. 155లో 114 గుంటల ప్రభుత్వ భూమి ఉందని అందులో సాగుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడ (ఫ్రీ కాస్ట్ వాల్) ను, ఇనుప గేట్ ను మొయినాబాద్ రెవెన్యూ అధికారులు జేసీబీ సహాయంతో తొలగించారన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే చట్టపైనమైన చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిర్దవర్ రాజేష్, రెవెన్యూ సిబ్బందితో భాస్కర్, భరత్, అంజయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అదుపు తప్పి స్కూటిని ఢీకొట్టిన లారీ

### -దుద్యాలగేట్ సమీపంలో ఘటన ఒకరి మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు,

**దుద్యాల, జూన్ 25, ప్రభాతవార్త;** ఎదురుగా వస్తున్న స్కూటిని లారీ ఢీకొట్టడంతో ఒకరు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన దుద్యాలగేట్ దగ్గర బుదవారం నాడు చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కోస్గి పట్టణానికి చెందిన అనిత, వెంకటేష్‌లకు మూడు సంవత్సరాల పాప అక్షిత ఉంది. వెంకటేష్ కారు డ్రైవింగ్ చేసుకుంటూ కోస్గి పట్టణంలోనే జీవనం సాగిస్తుండేవాడు అయితే వారి స్వంత స్కూటీ (టీఎస్07జేజి7811)గల బండిపై కోస్గి పట్టణం నుండి కొడంగల్‌కు బ్యాంకు లోన్ పని నిమిత్తం వెళ్తున్నారు. తాండూర్ నుండి సిమెంట్ లోడ్‌తో లారీ(ఏపీ03యు9362) మహబూబ్‌నగర్ వైపు వెళ్తుంది. ఇదే క్రమంలో దుద్యాల్‌గేట్ సమీపంలోని రైస్‌మిల్ దగ్గర లారీ టైర్లు కింద వెంకటేష్ బార్య అనిత, కూతురు అక్షితలు ఇద్దరు పడిపోయారు. అక్షిత అక్కడిక్కడే మృతి చెందగా శరీర అవయవాలు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యాయి. అనితకు తీవ్ర గాయాలు కావడంతో శ్వాస మాత్రమే అడుతూ అమె ప్రాణపాయ స్థితిలోకి వెళ్ళింది. వెంకటేష్ సైతం తీవ్ర గాయాలతో స్పృహలో ఉన్నాడు. ఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న దుద్యాల్ ఎస్సై యాదగిరి సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అక్షిత, శరీర అవాయాలను సంచిలో వేసి కోస్గి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వారిని మహబుబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అనిత,వెంకటేష్‌లు చికిత్స పోందుతున్నారు. అనిత పరిస్థితి విషమంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. వెంకటేష్ మాత్రం స్పృహలో ఉన్నట్లు సమాచారం ఘటనపై బంధువులలో వరసకు మామ అయిన శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదగిరి తెలిపారు.



కూతురు అక్షితతో అనిత, వెంకటేష్ దంపతుల (ఫైల్‌పోటో)

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతి ప్రవేశాలకు ఎంపికలు



.హకీంపేట్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు జిల్లా స్థాయిలో విద్యార్థులకు ఎంపికల కోసం పోటీలు నిర్వహించిన దృశ్యం

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జూన్ 25, ప్రభాతవార్త**

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్‌లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా స్థాయిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాల కోసం ఎంపికలకై హకీంపేట్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో వివిధ క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ లో వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు వివిధ మండలాల నుంచి సుమారు 55మంది విద్యార్థులు ఈ ఎంపికల కోసం పోటీల్లో పాల్గొన్నారు. దీనిలో విద్యార్థులకు ఎత్తు, బరువు, 30మీటర్ల ఫ్లయింగ్ స్టార్టర్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, ఫ్లెక్స్‌బిలిటీటెస్ట్, మెడిసిన్ బాల్ త్రో, 800మీటర్ల పరుగు పందెం, పట్టికల్ జంప్, 6/10 మీటర్ల షటిల్ పరుగు, మెడికల్ టెస్ట్ లు, పోటీలు నిర్వహించారు. ఈ జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను రాష్ట్ర స్థాయి ఎంపికల కోసం పోటీలకు వచ్చే జులై 3,4 తేదీల్లో పంపటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి పేర్కొన్నారు. ఈ పోటీలు జిల్లా అధికారి సమక్షంలో పిడిలు, పిఇటిలు పాల్గొని విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. వివిధ మండలాల ఎంఇఓలు, ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలల నుంచి విద్యార్థులను జిల్లా పోటీలకు ఎంపికల కోసం విద్యార్థులను పంపటం జరిగింది. జిల్లా యువజన, క్రీడల అధికారి పర్యవేక్షణలో శామీర్‌పేట మండలానికి చెందిన ఎంఇఓ కమలాకర్, వివిధ మండలాల పలువురు పిడిలు, పిఇటిలు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల బారిన పడకండి

### -పరిగి ఎస్సై సంతోష్ కుమార్



**పరిగి జూన్ 25 ప్రభాతవార్త :** అధికారుల ఆదేశాల మేరకు బుధవారం పరిగి పట్టణంలోని మోడల్ స్కూల్, జాఫర్ పల్లి జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులతో సమావేశం నిర్వహించి, పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ అవగాహన కల్పించారు.ప్రస్తుత ఆధునిక పోకడలతో విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడుతున్నారని, డ్రగ్స్ నిర్మూలిన కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు.. విద్యార్థి దశలో కేవలం భవిష్యత్తు లో ఉన్నత స్థానాలకు ఎదగడానికి విద్యార్థులు చదువు వైపు మక్కువ చూపాలని, డ్రగ్స్ నిర్మూలన తమవంతుగా చట్టానికి సహకరించాలని ఎస్సై సంతోష్ తెలిపారు.కార్యక్రమాల్లో పోలీసులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిందితుల రిమాండ్ ....రూ 2 లక్షల సొత్తు స్వాధీనం

**మేడ్చల్, జూన్ 25, ప్రభాతవార్త :** పలు దొంగతనాలకు పాల్పడిన నలుగురు నిందితులను మేడ్చల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పులు ప్రాంతాల్లో జరిగిన తొంగతనాలపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సీసీ పుటేజ్‌లు ఆదారంగా అనుమానాలతో తిరుగుతున్న మునికోటి నరేష్ (32), బనవత్ నరేష్ (27), కురకుల లోవరాజు (30), మహ్మద్ ఇస్మాయిల్ (34)లను పలు ప్రాంతాల్లో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో పలు దొంగతనాలు చేసినట్లు వారు ఒప్పుకున్నారు. కొంపల్లి సమీపంలో నివాసముంటు సెంట్రింగ్ పని చేసుకునే అమలాపురానికి చెందిన నరేష్‌తో నరేష్, లోవరాజులు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలో నిర్వహించే కోడి పందాల వద్ద కలుసుకుని పరిచయమయ్యారు. వీరు ముగ్గురు కలిసి తరుచూ మద్యం చేవిస్తూ విలాసవంతంగా తిరిగే వారు. సునాయసంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తొంగతనాలు చేయాలని నిర్ణహించుకున్నారు. పథకం ప్రకారం మేడ్చల్, శామీర్‌పేట్, పేట్‌బషీరాబాద్, జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడి సెంట్రింగ్ బాక్సులు, వాహనాల జాకీలు దొంగిలించేవారు. వీరు దొంగతనం చేసిన వస్తువులను భోళక్‌పూర్‌లోని ఇస్మాయిల్‌కు కొనుగోలు చేసి నిందితులకు సహకరించాడు. ఇలా దొంగతనాలు చేసి తప్పించుకు తిరుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. వీరివద్ద రూ. 2 లక్షల విలువ చేసే 280 సెంట్రింగ్ బాక్సులు, 30 జాకీలు, రెండు టాటా ఏసీ ఆటోలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.




మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శంకర్‌రెడ్డి

## రైతును రాజు చేయడమే మా లక్ష్యం

### -కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ

**యాచారం, జూన్ 25, ప్రభాతవార్త :** తెలంగాణలో రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ అన్నారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ కిసాన్ మండల అధ్యక్షుడు లిక్కి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు.. తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలకు 9 రోజులలో 9 వేలకోట్ల రూపాయలు రైతు భరోసా రైతు ఖాతాలో జమ చేసిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. వ్యవసాయం అంటే దండగ కాదు అని, వ్యవసాయం అంటే రైతు ఒక పండుగలా చేసుకునే పండుగ నిరూపించారు. రైతులకు అండగా నిలిచి వారికి చేతుడు వాదోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొట్టమొదటిగా రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిందన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేలు చేసే ప్రభుత్వమని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని విమర్శ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, డిసిసి కార్యదర్శి ఉప్పల్ భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వరికుప్పల తిరుమలేష్, కాంగ్రెస్ ఎస్టి సేల్ మండల అధ్యక్షుడు సప్ావత్ కిషన్ నాయక్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కానమోని జంగయ్య, గుర్రం రాజేందర్ రెడ్డి, పంది అంజి, పాశం జయప్రకాష్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మహమ్మద్ ఇబ్రహీం, కాంగ్రెస్ నాయకులు కేశమోని బిక్షపతి గౌడ్, మస్కు సిద్ధూ, మస్కు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌కు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెపత్రం అందజేత

**శామీర్‌పేట, జూన్ 25, ప్రభాతవార్త**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నందున అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌కు జిల్లా,మండల సిఐటియు నాయకులు సమ్మెపత్రాన్ని అందజేశారు. బుధవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌ను కార్యాలయంలో జిల్లా సిఐటియు నాయకులు కలిసి సమ్మెపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప మాట్లాడుతూ పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం కార్మికవర్గాన్ని ఆందోళనకు గురిచేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, దీనిని నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రక సమ్మెను జూలై 9న నిర్వహిస్తున్నందున ముందస్తుగా సమ్మె నోటీసును అందజేయటం జరిగిందన్నారు. దీనిలో జిల్లా నాయకులు ఎం.కిష్టప్పతో పాటు మండల సిపిఎం,సిఐటియు నాయకులు వై.ఎల్లయ్య, సుధాకర్, ముత్యాలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



అలియాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు సమ్మెపత్రాన్ని అందజేసిన సిఐటియు నాయకుల దృశ్యం

## వరుణుడు కరుణించాలని పూజలు



వర్షాలు కురవాలని పూజలు చేస్తున్న భక్తులు

**సదాశివపేట, జూన్ 25, ప్రభాతవార్త:**
వర్షాలు కురవాలని బుధవారం సదాశివపేటలోని మల్లికార్జునస్వామి దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. వర్షాలు కురవకపోవడంతో మొలకలు జీవించలేక తల్లడిల్లుతున్నాయని తెలంగాణ మంజీరా రైతు సమాఖ్య అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ అన్నారు. వానదేవుడు కరుణించి భారీ వర్షాలు కురవాలని బీటలువారిన పొలాలు తడిపి రైతును మురిపించాలని ప్రత్యేకపూజలు చేశారు. మంటి ఎడ్ల అమావాస్య సందర్భంగా సదాశివపేటలోని భక్తులు ఘనంగా పూజలు చేశారు. 1983,84 పదవ తరగతి పూర్వ విద్యార్థుల మిత్రబృందం దంపతులు గంట శివయ్య ఈశ్వరమ్మ, శంకర్ అనురాధలు, మల్లికార్జునస్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి పుష్పాదులతో అలంకరణచేసి మధురమైన వంటకాలు నైవేద్యంగా సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. కార్యక్రమంలో మిత్ర బృందం దంపతులతోపాటు రాధాకృష్ణ, గందిగ రాజు, రామకృష్ణ, నందు, శంకరప్ప, శ్రీనివాస్‌రెడ్డి, ప్రమోద్ పటేల్, భజనమండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు దరఖాస్తులు ఆహ్వానం

**సదాశివపేట, జూన్ 25, ప్రభాతవార్త:**
కెపాల్ గమ్ ఛారిటీ సిటీ గ్రేస్ ల్యాండ్ హైస్కూల్లో ఒకటవ తరగతి నుండి పదవ తరగతిలో చేరేందుకు నిరుపేద విద్యార్థులకు అడ్మిషన్లను ప్రారంభించినట్లు గ్రేస్ ల్యాండ్ పాఠశాలమేనేజర్ మోహన్‌దాస్ తెలిపారు. సదాశివపేట మండల పరిధిలోని మద్దికుంట శివారులోని కెపాల్ గమ్ ఛారిటీ సిటీలోని గ్రేస్ ల్యాండ్ స్కూల్‌లో అనాథలు, పేద పిల్లలకు ఉచిత విద్యాబోధనలు చేస్తామన్నారు. పాఠశాలలో చేరే విద్యార్థులందరికీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని బాలబాలికలకు వేరువేరుగా, వసతిగృహాలు ఉన్నాయి చెప్పారు. పాఠశాలలో చేరే విద్యార్థులు గమ్ ఛారిటీ సిటీలోని గ్రేస్ ల్యాండ్ హైస్కూల్లో సంప్రతించాలని ఆయన కోరారు. స్కూల్‌లో అన్ని సబ్జెక్టులు చెప్పడానికి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. అనుభవం కలిగిన అర్హులైన అభ్యర్థులు ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని కెపాల్ గమ్ ఛారిటీ సిటీలోని గ్రేస్ ల్యాండ్ హైస్కూల్ కార్యాలయంలో సంప్రతించాలన్నారు.

## సిఎం చిత్రపటానికి కాంగ్రెస్ పాలాభిషేకం



రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మనూర్, జూన్ 25, ప్రభాతవార్త:**
రైతుల, పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు. మండల కేంద్రమైన మనూర్‌లోని రైతు వేదికలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవాచారి జోషి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, మాజీ సర్పంచులు దిగంబర్‌రెడ్డి, బ్రాహ్మానందరెడ్డి, శిరూర్ సాయిలు, అశోక్‌రావు, రాజు, ముకుంద్‌రెడ్డి, పరశురాంరెడ్డి, రఘురాం, ఆయాగ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల వివరాలు పంపండి



పాఠశాలల బాధ్యులకు సూచనలు చేస్తున్న ఎంఈఓ

**కంగ్టి, జూన్ 25, ప్రభాతవార్త:**
తమ తమ పాఠశాలల వివరాలను ఫార్మెట్ రూపంలో తీసుకురావాలని ఎంఈఓ పాఠశాలల బాధ్యులకు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన కంగ్టిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ 2025-26 విద్యాసంవత్సరంలో పాఠశాల ఎన్‌రోల్‌మెంట్, గత విద్యాసంవత్సరం ఎన్‌రోల్‌మెంట్, ఈసారి నిర్వహించిన బడిబాటలో కొత్తగా చేరిన విద్యార్థుల వివరాలు, అంగన్‌వాడీ కేంద్రాల నుంచి పాఠశాలలో చేరిన విద్యార్థుల వివరాలు, ప్రయివేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థుల వివరాలు, 2025-26 విద్యాసంవత్సరం ఏకరూప దుస్తుల(ఒకజతకు), పాఠ్యపుస్తకాల డిక్లరేషన్ ఎంఓఎంబి వర్క్ స్టేటస్, ఎపిసి సివిల్ వర్క్ స్టేటస్, పాఠశాలకు అవసరమైన అదనపు అవసరాల వివరాలను తమతమ ఫోన్ వాట్సప్‌కుపంపిన ఫార్మెట్‌లో తీసుకురావాలని ఎంఈఓ సూచించారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

**-మనూర్ ఎస్ఐ కోటేశ్వరరావు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ కోటేశ్వరరావు

**మనూర్, జూన్ 25, ప్రభాతవార్త:**
మాదకద్రవ్యాలను నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్ఐ కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాయిపల్లి ఎస్బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ యూత్ ట్రైనింగ్ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ చెడువ్యసనాలకు అలవాటుపడితే వారి భవిష్యత్తు బూడిదలో పోసిన పన్నీరులా మారుతుందని, అందుకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండటంతోపాటు ఇతరులనుసైతం అవగాహనపర్చాలని సూచించారు. మత్తుపదార్థాల వినియోగం సామాజిక సమస్యగా మారిందని, సమాజాన్ని ఉద్ధరించుకునేందుకు యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి, మత్తుపదార్థాలు వినియోగిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ గోవిందనాయక్, పోలీసు, ఎస్బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు, యూత్ ట్రైనింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అందోల్ నియోజకవర్గంలోనే నవోదయ విద్యాలయం

**-సుల్తాన్‌పూర్ జెఎన్‌టీయుహెచ్‌లో తాత్కాలిక వసతులు**
**-ఫలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషి**

**చౌటకూరు, జూన్ 25, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లాకు మంజూరైన జవహర్ నవోదయవిద్యాయలం (ఎఎన్వీ)అందోల్ నియోజకవర్గం చౌటకూరు మండలంలో ఏర్పాటు కానుంది. జిల్లాకు మంజూరైన నవోదయ విదాలయం నారాయణఖేడ్ ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలని జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, పటాన్‌చెరులో చేసుకోవాలని మెదక్ ఎంపి రఘునందన్‌రావులు ముమ్మర ప్రయత్నాలు చేసినా రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖమంత్రి సి.దామోదర్ రాజనర్సింహ అందోల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకునేలా చేసిన ప్రయత్నాలు సఫలీకృతయి.

**సుల్తాన్‌పూర్ జెఎన్టీయులో తాత్కాలిక వసతి..**
అందోలు నియోజకవర్గంలో ఏర్పాటు కానున్న నవోదయ విద్యాలయాన్ని తాత్కాలికంగా మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లోని జెఎన్టీయుహెచ్‌లో తాత్కాలికంగా ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 2025-26విద్యాసంవత్సరం నుంచి నవోదయవిద్యాలయం తరగతులు ప్రారంభం కానుండటంతో సుల్తాన్‌పూర్‌లోని జెఎన్టీయుహెచ్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో జిప్లస్2 విధానంలో నిర్మించిన క్యాంటీన్, స్పోర్ట్స్ భవనం, అతిథిగృహంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసేందుకు గతంలో కలెక్టర్‌గా విధులు నిర్వహించిన వల్లూరు క్రాంతి, జిల్లా విద్యాధికారులు పరిశీలించి ఉన్నారు. క్యాంటిన్ స్పోర్ట్స్ భవనంతో బాలురకు వసతితోపాటు తరగతుల నిర్వాహణ, అతిథి గృహంలో ప్రిన్సిపాల్ చాంబర్, బాలికల వసతి గృహాన్ని కొనసాగించేందుకు నిర్ణయించుకుని నవోదయ విద్యాలయ సమితికి అప్పగించేందుకు జెఎన్టీయుహెచ్ ఉన్నతాధికారులు సుముఖత వ్యక్తం చేశారు. జెఎన్టీయుహెచ్‌లో విద్యాలయం నడుపుకునేందుకు అవకాశం కల్పించడంతో నవోదయ విద్యాలయం వినియోగించే నీలం, తెలుపు రంగులు ప్రస్ఫుటమయ్యేలా భవనాలను తీర్చిదిద్దుకునే పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు.



సుల్తాన్‌పూర్‌లోని జెఎన్టీయూహెచ్ దృశ్యం

మండలంలో నవోదయ విద్యాలయం ఏర్పాటు కానుండటంతో ఈప్రాంతం విద్యారంగంలో మరింతవేగం పుంజుకోవడం ఖాయమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఉమ్మడి పుల్‌కల్ మండలంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖమంత్రి సి. దామోదర్ రాజనర్సింహ దూరదృష్టితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన విద్యాసంస్థలను అందోల్ నియోజకవర్గంలోని చౌటకూరు, పుల్‌కల్ మండలాల్లో ఏర్పాటుచేసుకోవడంలో సఫలీకృతులవుతూ వస్తున్నారు. పుల్‌కల్ మండలంలోని బస్వాపూర్‌లో 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల భవనం నిర్మాణానికి మంత్రి భూమి పూజలు సైతం చేసి ఉన్నారు. పరిపాలన అనుమతులు రాగానే టెండర్లు ఆహ్వానించి నిర్మాణం పనులు ప్రారంభించనున్నారు. ఇదిలా ఉండగా శివంపేటగ్రామ శివారులో సాంకేతిక విద్యాభ్యాసం కొనసాగుతోంది. జెఎన్టీయుహెచ్‌లో తాత్కాలికంగా నవోదయ విద్యాలయం ఏర్పాటుకు తాత్కాలిక మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 21లక్షల రూపాయలను మంజూరు చేసింది. ప్రస్తుత విద్యాసంవత్సంలో 6వ తరగతితో ప్రారంభం అయి రానున్న సంవత్సరాల్లో అప్‌గ్రేడ్ అవుతూ వస్తుంది. విద్యాయలంలో 6వ తరగతిలో విద్యను అందుకునేందుకు ప్రవేశ పరీక్షలను సైతం నిర్వహించారు. రానున్న పక్షం రోజుల్లో విద్యాలయంలో బడిగంటను మోగించేందుకు అధికారులు పనులు నిర్వహిస్తున్నారు. నవోదయ విద్యాయలయం ఏర్పాటుతో సంగారెడ్డి జిల్లా విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పడం ఎంత మాత్రం అతిశయోక్తికాదు.

## చీకటి అధ్యయానికి 50 సంవత్సరాలు

**-మండల బిజెపిపార్టీ అధ్యక్షుడు కావలి ఐలేష్**



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**గుమ్మడిదల, జూన్ 25, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా కేంద్రం బిజెపిపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయానికి 50సంవత్సరాలు పూర్తి అయినందుకు జిల్లా పార్టీ కార్యాలయ సమావేశంలో గుమ్మడిదల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కావలి ఐలేష్, ఆధ్వర్యంలో బిజెపి నాయకులు జిల్లాకేంద్రానికి తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో తెలంగాణ బిజెపిపార్టీ రాష్ట్రప్రధానకార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా రథసారధి, గోదావరి అంజిరెడ్డి, జిల్లాకౌన్సిల్ సభ్యుడు పలుగు గోవర్ధన్‌రెడ్డి, గుమ్మడిదల మండల కమిటీ సెక్రెటరీ కోఆర్డినేటర్ సరిగారి వీరారెడ్డి, జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి, అసెంబ్లీ కిసాన్‌మోర్చా అధ్యక్షులు రాఘవరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చింతల యాదగిరి, మాజీ ప్రధాన కార్యదర్శి, భూచ్చగారి రాంరెడ్డి, మండల పదాధికారుల కార్యవర్గ సభ్యులు ముత్యాల గౌడ్, భూత్ అధ్యక్షులు ఆకుల నాగరాజు, దాయి రాజశేఖర్‌రెడ్డి, గుమ్మడిదల మండలశాఖ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**-విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**



విద్యార్థులకు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, జూన్ 25, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి వార్డులో బుధవారం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన జరిగే నష్టాలను గురించి అవగాహన కార్యక్రమాలను పోలీస్‌శాఖ, ఉపాధ్యాయులు ఉమ్మడిగా అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గుమ్మడిదల మండల ఎస్సై భరత్‌భూషణ్, మండల ఎంఈఓ డి.రాంబాబు, ప్రసాద్, ఉపాధ్యాయులు పోలీసుశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**గజ్వేల్, జూన్ 25, ప్రభాతవార్త:**
గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో ఉన్న 33/11 కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల, కొత్త 33 కెవి బ్రేకర్ ఫిక్సింగ్ ఉన్నందున నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు అహ్మదీపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని అహ్మదీపూర్, పిడిచెడ్, శేరిపల్లి, దిలాల్‌పూర్, కొల్గూరు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ప్రజ్ఞాపూర్ ఎఈ కె.సత్యం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ గమనించి విద్యుత్‌శాఖకు సహకరించాలని తెలిపారు.

## తడి,పొడి చెత్త వేరుచేసే అవగాహన కార్యక్రమం



తడి,పొడి చెత్త వేరుచేసే పద్ధతిని వివరిస్తున్న అధికారులు

**అమీన్‌పూర్, జూన్ 25, ప్రభాతవార్త:**
అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సిడిఎంఎ అమలుచేస్తున్న 100రోజుల కార్యాచరణ ప్రణాళికలోభాగంగా, వార్డు నంబర్ 16లో రెవెన్యూ అధికారి ఆర్వో ఆధ్వర్యంలో తడి,పొడి చెత్త వేరుచేయడం ఇంటిలో కంపోస్టింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తడిచెత్త, పొడిచెత్త వేరుచేయాల్సిన అవసరం గురించి ప్రజలకు వివరించడమేకాక, ఇంటివద్దనే సేంద్రియ తడిచెత్తను కంపోస్టింగ్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలనే సందేశం ఇవ్వబడింది. కార్యక్రమంలో చెత్త వేరుచేసే సరళమైన పద్ధతులు ఇంట్లో కంపోస్టతయారీపై ప్రాక్టికల్ డెమోస్ నిర్వహించి, స్థానిక నివాసితులతో ప్రత్యక్షంగా చర్చించారు. ప్రజలు, కాలనీసంఘాల సభ్యులు, విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈఅవగాహన కార్యక్రమం సిడిఎంఎ 100రోజుల ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబడుతున్న శుభ్రత, పర్యావరణ సంరక్షణ చర్యల్లో ఒకభాగంగా ఉంది. దీని ప్రధాన లక్ష్యం చెత్తను తగ్గించడం, శుభ్రతను మెరుగుపరచడం ప్రజల్లో పర్యావరణపట్ల బాధ్యతను పెంపొందించడం.

## అగ్నిప్రమాదాలు నివారిద్దాం-దేశాన్ని సురక్షితంగా ఉంచుదాం

**-అగ్నిమాపక సిబ్బందికి సిఐఎస్ఎఫ్ అవగాహన**



అగ్నిమాపక సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న సిఐఎస్ఎఫ్

**రామచంద్రాపురం, జూన్ 25, ప్రభాతవార్త:**
అగ్నిప్రమాదాలను నివారించుకుంటూ భారతదేశాన్ని సురక్షితప్రదేశంగా మార్చుకోవాల్సిన అవసరం అగ్నిమాపక అధికారులు, సిబ్బందిపై ఉందని సిఐఎస్ఎఫ్ కమాండెంట్ మంజీత్‌కుమార్ అన్నారు. హైద్రాబాద్‌లోని సిఐఎస్ఎఫ్ ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఎఫ్ఎస్‌టిఐ)అగ్నిమాపక భద్రతా శిక్షణలో భాగంగా హోం మంత్రిత్వశాఖ ఆదేశాల ఆదారంగా వివిధ విభాగాల అగ్నిమాపక సిబ్బందికి భారతప్రభుత్వం అగ్నిమాపక నైపుణ్యాలను అందించేందుకు సిఐఎస్ఎఫ్ ప్రత్యేక కోర్సును రూపొందించిందన్నారు. 22రాష్ట్రాలలో 150కిపైగా నగరాల నుంచి 380మంది అగ్నిమాపక సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్షించడంలో, పరిష్కరించడంలో ప్రత్యేకత కలిగిన ఆధునిక అగ్నిమాపకపద్ధతుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. భారతదేశంలోని అన్నినగరాల్లో అత్యవసర పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి అగ్నిమాపక సిబ్బందిని సిద్ధం చేయటానికి శిక్షణ కొనసాగిస్తామని మంజీత్‌కుమార్ అన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు 100 రోజుల కార్యాచరణ




మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతున్న అధికారులు

**అమీన్‌పూర్, జూన్ 25, ప్రభాతవార్త:**
వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు అమీన్‌పూర్ మున్సిపాలిటీ, జిల్లా మలేరియా ఆరోగ్యాధికారి, వైద్యబృందాలతో కలిసి 100రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను బుధవారం ప్రారంభించింది. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వ్యాధులపై ముమ్మరంగా చర్యలు తీసుకోవాలనేలక్ష్యంగా ఈప్రణాళిక రూపొందించబడింది. మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపాలిటీ అధికారులు, జిల్లా మలేరియా అధికారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వారు ఈప్రణాళికలో చేపట్టనున్న చర్యలను వివరించారు. ప్రమాదకర ప్రాంతాల్లో ఫోగింగ్, నిల్వ నీటిని తొలగించడం, చేపలు వదిలి దోమల నియంత్రణ, ఇంటింటికీ ప్రచారం, పాఠశాలలు, బస్తీల్లో అవగాహన కార్యక్రమాలు, హైరిస్క్ ప్రాంతాల్లో మొబైల్ వైద్య బృందాల ద్వారా ప్రాథమిక వైద్య, పారిశుధ్య, నీటిసరఫరా, ఇంజనీరింగ్ శాఖలతో కలిసి దోమల ఉత్పత్తికి అవకాశం ఉన్న ప్రదేశాల తొలగింపు, అనుమానిత కేసులపై వేగవంతమైన గుర్తింపు, వైద్యం ప్రారంభం. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ, ప్రజల సహకారం లేకుండా ఈ ప్రయత్నం విజయవంతం కాదు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలి, నిల్వనీటిని నివారించాలి అని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ, తగిన ముందస్తుచర్యలు తీసుకుంటే పెద్ద ఎత్తున వ్యాధుల వ్యాప్తిని నిరోధించవచ్చు అని చెప్పారు. వైద్య బృందాలు సకాలంలో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రతించాలనీ, అవసరమైన సమాచారం కోసం మునిసిపాలిటీ ఆరోగ్య హెల్ప్‌లైన్‌ను సంప్రతించవచ్చునని అధికారులు సూచించారు.

## పల్లాను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**ధూళిమిట్ట, జూన్ 25, ప్రభాతవార్త:**
ఇటీవల గాయపడి చికిత్సపొంది విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ధూళిమిట్ట మండల బిఆర్ఎస్ నాయకులు బుధవారం పరామర్శించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో జాలపల్లి గ్రామ మాజీసర్పంచ్ చొప్పరి వరలక్ష్మిసాగర్, గొడుగు జంపయ్య, చొప్పరి మైసయ్య, జక్కు కొమరయ్య, నాగులపల్లి మల్లేశం, పోతిరెడ్డి నర్సింహులు, మెతుకు భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చేర్యాల, జూన్ 25, ప్రభాతవార్త:**
చేర్యాల మండలపరిధిలోని వివిధ ప్రమాదాల్లో గాయపడిన, అనారోగ్యంతో చికిత్సపొందుతున్న నిరుపేదల కుటుంబాలకు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చొరవతో బుధవారం కాంగ్రెస్ పార్టీ నేతలు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. కార్యక్రమంలో పూర్మ ఆగంరెడ్డి, కొమ్ము రవి, దాసరి శ్రీకాంత్, ఆడెపు నరేందర్,అంబాల రాములు, ఖాత శ్రీనివాస్, తాటికొండ సదానందం, మల్లిగారి నర్సింహులు తదితరులు ఉన్నారు.

**ధూళిమిట్టలో...**
ధూళిమిట్ట పట్టణంతోపాటు లింగాపూర్, తోర్నాల, హనుమతండ గ్రామాలకు చెందిన బాధితులకు బుధవారం సిఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్‌పార్టీ నాయకులు అందించారు. కార్యక్రమంలో కోల సాయిలుగౌడ్, మేక మల్లేశం, జక్కిరెడ్డి సుదర్శన్, సందిటి లక్ష్మిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మనోహర్, చొప్పాల అనిల్‌గౌడ్, రాజయ్య, అంజయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థినులకు పుస్తకాలు అందచేసిన ఎమ్మెల్యే

**మనూర్, జూన్ 25, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పుల్‌కుర్తి గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యను అందుకుంటున్న విద్యార్థినులకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాఠ్యపుస్తకాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యపట్ల ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నారన్నారు. విద్యా సంవత్సం ఆరంభంరోజే విద్యార్థులకు నోటుపుస్తకాలు, యూనిఫాంలు అందించారని, డిజిటల్ తరగతులు నిర్వహిస్తూ నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

**కాంగ్రెస్ నేత కబీర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే...**
మండల పరిధిలోని పుల్‌కుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కబీర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బుధవారం కబీర్ నివాసానికి చేరుకుని కబీర్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందుకునేందుకు తనవంతు సహకారం అందిస్తానని కబీర్‌కు భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ హైమద్ హుస్సేన్, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, మాజీ ఎంపిటిసి సభ్యులు పోతుల సంగారెడ్డి, మాజీ సర్పంచ్ దిగంబర్‌రెడ్డి, వినోద్‌పాటిల్, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింలు, వైజనాథ్, సంగారెడ్డి, నరసింహారెడ్డి, మైపాల్‌రెడ్డి, మాలిక్, జావిద్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నిరసనలతోనే రైతుభరోసా

**-బిఆర్ఎస్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి**

**రామచంద్రాపురం, జూన్ 25, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని రామంద్రాపురం జిన్నారం, పటాన్‌చెరు, అమీన్‌పూర్ మండలాల రైతుకు రైతుభరోసా అందచేయాలని బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసనలకు కాంగ్రెస్ ప్రభుత్వం దిగొచ్చి రైతులకు రైతు భరోసా అందచేసిందని పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి అన్నారు. వారంరోజుల క్రితం మాజీమంత్రి హరీష్‌రావు తన్నీరు నేతృత్వంలో నియోజకవర్గంలోని ఆయామండలాల బిఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి నిర్వహించిన మహాధర్నాలో రైతుభరోసా అందచేయాలని, లేకుంటే రింగ్‌రోడ్డును దిగ్బంధిస్తామని హెచ్చరించినట్లు గుర్తుచేశారు. బిఆర్ఎస్ నాయకుల హెచ్చరికలకు దిగొచ్చిన కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులఖాతాల్లో రైతుభరోసాను క్రెడిట్ చేసిందన్నారు. రైతుల, పేదల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పోరాటాలు చేస్తుందని ఆదర్శ్‌రెడ్డి పేర్కొన్నారు.

## ప్రహరీ పనులను పరిశీలించిన అధికారులు



కందిలో ప్రహరీ పనులను పరిశీలిస్తున్న అధికారులు

**కంది, జూన్ 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కందిలోని 656 సర్వే నంబర్‌లోని హెచ్ఎండిఎ ప్రహరీ గోడ నిర్మాణం పనులను బుధవారం తహసీల్దార్ రవికుమార్, హెచ్ఎండిఎ డిఈ సత్యప్రసాద్, ఆర్ఐ కోటేశ్వర్‌రావులు పరిశీలించారు.

## టిబి ముక్తిపై అవగాహన



కరస్‌గుత్తి పిహెచ్‌సిలో టిబి ముక్తిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, జూన్ 26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కరస్‌గుత్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం టిబి ముక్తి...భారత్ అభియాన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యురాలు జువేరియా బేగం మాట్లాడుతూ దగ్గు, చలి జ్వరం ఉన్నవారు ఆరోగ్య కేంద్రానికి చేరుకుని వైద్యపరీక్షలుచేయించుకోవాలన్నారు. వర్షాకాలం ఆరంభం అయినందును తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూసుకోవాలని, పరిశుభ్రతతోనే తమ ఆరోగ్యం తమ అదుపులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం

**గజ్వేల్ టౌన్, జూన్ 25, ప్రభాతవార్త:**
వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్కు చౌరస్తా వద్ద అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాచారం దేవాలయ మాజీడైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్, కాంగ్రెస్‌పార్టీ యువనాయకుడు ఉప్పల ప్రవీణ్ పాల్గొన్నారు. ఇందులో అత్తెల్లి భద్రయ్య, బాల్‌లక్ష్మిల జ్ఞాపకార్థం అత్తెలి అంజయ్య, విజయలక్ష్మి, లక్ష్మయ్య, పద్మలు కుటుంబసభ్యులతోకలిసి అన్నదానంచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డా. ప్రవీణ్, ప్రశాంతి, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, మాజీ వైస్‌ఎంపిపి అత్తెల్లి లక్ష్మయ్య, ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ, రుక్మయ్య, గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్, కాశీనాథ్, మహేందర్, సిద్ది రామచంద్రం, నవీన్, ప్రవీణ్, ప్రశాంత్, వెంకటేష్, నరేష్, సిద్దేశ్వర, లచ్చలు, శంకరయ్య, సంతోష్, పద్మశాలిసంఘం యూత్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడి చెత్త అక్కడే..

-కాలనీలు, బస్తీలల్లో గాడితప్పుతున్న పారిశుధ్య నిర్వహణ
-రెండు మూడు రోజులైనా కానరాని ఆటోలు
-అధికారులు అదేశించినప్పుడే హడావిడి
-ఆతర్వాత ఎప్పటికేలాగే చెత్తసేకరణ



**హైదరాబాద్, జూన్ 25,ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎక్కడి చెత్త అక్కడ కుప్పలుగా దర్శనమిస్తుంది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మహానగరాన్ని డంపర్ బిన్ ఫ్రీ సిటీ చేయాలన్న జీహెచ్ఎంసీ అధికారుల ప్రయత్నం విఫలమై, సిటీ మొత్తం గ్యార్బేజీ ఫుల్ సిటీగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెత్త కుండీలు, ఆ తర్వాత డంపర్ బిన్లను ఏర్పాటు చేయటంతో స్థానికులు అలవాటుగా వాటిల్లో చెత్తను వేసేవారు. కానీ బిన్ ఫ్రీ సిటీ పేరిట వాటిని తొలగించటంతో రెగ్యులర్ గా చెత్త పడే ప్రాంతంతో పాటు ఖాళీ ప్రదేశాలు, కూడళ్లలో చెత్త పేరుకుపోతుంది. గ్రేటర్ పరిధిలో పారిశుధ్య పనులు నిర్వర్తించేందుకు సుమారు 14 ఏళ్ల క్రితం రాంకీ సంస్థతో జీహెచ్ఎంసీ చేసుకున్న ఒప్పందం అమలుకు గతంలో అడ్డంకులు తలెత్తగా, ప్రస్తుతం ఆ ఒప్పందాన్ని జీహెచ్ఎంసీ దశల వారీగా అమలు చేస్తుంది. ఈ ఒప్పందం చేసుకున్న కొత్తలో ఒక్కో టన్నుకు రూ.810 చెల్లిస్తూ, ఏటా అయిదు శాతం పెంచాలన్న నిబంధనను అగ్రిమెంట్ లో పొందుపరిచారు. రోజుకి 7 వేల మెట్రిక్ టన్నుల చెత్తకు గాను జీహెచ్ఎంసీ రాంకీకి నెలసరి బిల్లులను చెల్లిస్తుంది. ఈ మొత్తం బిల్లుల్లో పది శాతం ఎస్క్రో ఖాతాలో జమ చేస్తుంది. ప్రస్తుతం ఒక్కో టన్ను చెత్తకు జీహెచ్ఎంసీ రూ.2 వేలపై చిలుకు చెల్లిస్తున్నట్లు తెలిసింది. అయినా చెత్త సేకరణ, తరలింపునకు సంబంధించి రాంకీ, జీహెచ్ఎంసీ మధ్య నెలకొన్న సమన్వయ లోపం కారణంగా ఎక్కడా కూడా చెత్త సకాలంలో తొలగించకపోవటంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాంకీ బిల్లులు రూ.కోట్లలో పేరుకుపోవటంతో బిల్లులు చెల్లించటంలో జాప్యం జరుగుతున్నందున ఈ నెల 4వ తేదీ నుంచి 25 టన్నర్ చెత్త తరలించే వాహనాలను రాంకీ నిలిపేయటంతో ఆ తర్వాత మూడు రోజులకు వచ్చిన బక్రీద్ పండుగ వ్యర్థాలతో నగరంలోని పాతబస్తీలోని పలు ప్రాంతాలు కంపు కొట్టాయి. ట్రాన్స్ ఫర్ స్టేషన్లలోను కెపాసిటీని మించి చెత్త పేరుకుపోవటంతో, దాన్ని డంపింగ్ యార్డుకు తరలించేందుకు అధికారులు చాలా అవస్థలు పడ్డారు.

**అక్కడా అదే పరిస్థితి..**

సంపన్నవర్గాలు, సెలబ్రిటీలు, రాజకీయ ప్రముఖులు నివసించే బంజారాహిల్స్ డివిజన్ లోని నందినగర్, ఫిల్మ్ నగర్ చెత్త కుప్పలు పేరుకుపోయినట్లు స్థానికులు వెల్లడించారు. బంజారాహిల్స్ రోడ్ నెం.10లోని బసవతారకం కేన్సర్ ఆసుపత్రి వెనుక రోడ్డు నిర్మాణ వ్యర్థాలను తొలగించడంలో వహిస్తున్న నిరక్ష్యం స్థానికుల పాలిట శాపంగా మారింది.అలాగే నిర్మాణ వ్యర్థాలను తొలగించాలంటూ స్థానికులు జిహెచ్ఎంసికి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకుండా పోయింది. కొంతమంది నేరుగా జీహెచ్ఎంసీ కమిషనర్ని కలిసి ఫిర్యాదు చేయడంతో కాంట్రాక్టర్ నిరక్ష్యంపై మండిపడినట్టు తెలిసింది. నందిన గర్, ఫిల్మ్ నగర్‌లలో చెత్త కుప్పలుగా పేరుకుపోవటంతో ఓ మాజీ సీఎం, మరో జీహెచ్ ఎంసీ మాజీ కమిషనర్‌లు ముక్కు మూసుకుని ఈ ప్రాంతాల మీదుగా రాకపోకలు సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది.

**సమయానికి తీసుకెళ్లకుండా .. యజమానులతో పంచాయతీ**

స్వచ్ఛఆటోలకు ఆయా కాలనీల్లో కేటాయించిన ఇండ్లకు వెళ్ళి ప్రతి ఇంటి నుంచి క్రమం తప్పకుండా తడి,పొడి చెత్తను విభజించి ,వేర్వేరుగా డంపింగ్ యార్డ్‌కు తరలించాల్సిన బాధ్యత వారిపై ఉంది. దీనికి గానూ సర్వీస్ చార్జీల కింద ప్రతిఇంటి యజమానినుంచి కొంత రుసుము వసూలు చేస్తుంటారు. సంపన్నులు ఉండే కాలనీల్లో నెలకు రూ.200 వసూలు చేస్తుండగా పేదల బస్తీలల్లో నెలకు రూ.100-150 వరకు వసూలు చేస్తున్నారు. దీంతో ఆంటోలు నడిపేవారు నెలకు 50నుంచి 60వేల ఆదాయం పొందుతున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో ఆటోలు సమయానికి రాకుండా రెండు మూడురోజులకు ఇకసారి వస్తే నెలాకరులో డబ్బులు ఇచ్చేందుకు యజమానులు నిరాకరిస్తున్నారు. దీంతో స్వచ్ఛ ఆటోల నిర్వాహాకులు వారితో గొడవకు దిగుతున్నారు. అలాగే నగరంలో దాదపు 500చోట్ల వారంతపు సంతలు జరగుతన్నాయి. సంత జరిగిన రోజు అక్కడ దాదాపు రెండూ మూడు టన్నుల చెత్త పోగవుతుంది. అలాగే చిన్నచిన్న తోపుడు బండ్లు, చిరుతిండ్లు విక్రయించే దుకాణాలవద్ద పోగయ్యే చెత్తను సైతం దుకాణదారులు అడిగినంత డబ్బులు ఇవ్వకపోవడంతో సేకరించటం లేదన్న ఆరోపణలు వినిస్తున్నాయి.

## సేవలాల్ సేన రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి : రామచంద్రనాయక్ చౌహాన్

**నిజాంపేట్, జూన్ 25, ప్రభాతవార్త**

సేవాలాల్ సేన సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 28, 29 తేదీన హైదరాబాద్, ఉప్పల్, రామంతపురం, ప్రగతి నగర్‌లో జరిగే సేవాలాల్ సేన రాష్ట్ర స్థాయి సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన కార్యదర్శి రామచంద్రనాయక్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ రాష్ట్ర కార్యాలయం నుండి మాట్లాడుతూ గిరిజనులు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని దానికి అనుగుణంగా సామా జిక, రాజకీయ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా సేవాలాల్ సేన రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాల్లో సేవాలాల్ సేన సైనికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి రామచంద్ర నాయక్ పిలుపునివ్వడం జరిగింది.

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు

**పేట్ బషీరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఎమ్మె ల్యే చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన సహా య సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బోరుబావి సత్యానారాయ ణ, రాష్ట్ర కార్యదర్శి కుంట సిద్ధిరాములు, జంగిటి రవి, మీడియా సెక్రెటరీ సాయిని శ్రీనివాస్, షాపూర్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, సూరారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్,నాయకులు చంద్రగిరి సతీష్ పాల్గొన్నారు.

# సర్కార్ బడుల్లో నో అడ్మిషన్..

-ప్రవేశాల కోసం వస్తున్న వారిని తిప్పిపంపుతున్న వైనం
-ఒకవైపు బడిబాట ద్వారా అడ్మిషన్ల కోసం ప్రచారం..
మరోవైపు అడ్మిషన్ లేదంటూ చెబుతున్న ఉపాధ్యాయులు
-బాచుపల్లి మండలం ప్రగతినగర్ పాఠశాలలో విచిత్ర పరిస్థితి

**నిజాంపేట్, జూన్ 25, ప్రభాతవార్త**

సర్కార్ బడుల్లో సకల సదుపాయాలూ ఉన్నాయి. యూనిఫాంలు, పాఠ్య, నోట్ పుస్తకాలు ఉచితం.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. డిజిటల్ తరగతులు ప్రత్యేకం. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు కొరత లేదు. కార్పొరేట్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన ఉంది. ఇంకేం.. ప్రభుత్వ పాఠశాలల్లో చేరండి.. అంటూ బడిబాట కార్యక్రమం ద్వారా సర్కారీ పాఠశాలల ఉపాధ్యాయులు ఊదరగొట్టేశారు. బస్తీల్లో పాదయాత్రలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాల గురించి వివరిస్తూ అడ్మిషన్లు పెంచుకునేందుకు చేసిన ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. కానీ అడ్మిషన్ల కోసం వచ్చేవారికి కొన్ని చోట్ల విచిత్రమైన పరిస్థితి ఎదురవుతోంది. సర్కారీ బడుల్లో నో అడ్మిషన్ అంటూ ఖరాఖండీగా చెప్పేస్తున్నారు. మరికొందరు ఒక అడుగు ముందుకు వేసి ఉపాధ్యాయులు లేరు.. వారిని నియమించండి.. అంటూ తల్లిదండ్రులకే చెబుతుండడం మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇదీ బాచుపల్లి మండల పరిధిలోని కొన్ని పాఠశాలల్లో తమ పిల్లల అడ్మిషన్ల కోసం వస్తున్న తల్లిదండ్రులకు ఎదురవుతున్న వింత పరిస్థితి. ముఖ్యంగా ప్రగతినగర్ ప్రభుత్వ పాఠశాలలో ఈ పరిస్థితి నెలకొంది.

**ఒకవైపు చేరండంటూనే..మరోవైపు అడ్మిషన్ లేదంటూ..**

బాచుపల్లి మండల పరిధిలో నిజాంపేట, ప్రగతి నగర్, బాచుపల్లి ప్రాంతాల్లో మూడు ప్రభుత్వ ఉన్నత, ఏడు ప్రాథమిక, ఒక యూపీఎస్ పాఠశాలలు ఉన్నాయి. ఈ మండల పరిధిలో మూడు లక్షల పైచిలుకు జనాభా ఉంటుంది. సామాన్య, మధ్యతరగతి కుటుంబీకులే ఎక్కువగా నివసిస్తుంటారు. ఈ క్రమంలో ఇక్కడి సర్కారీ బడుల్లో ఏయేటికాయేడు అడ్మిషన్ల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ప్రతిఏటా పాఠశాలలు పునఃప్రారంభ సమయంలో బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలు, అక్కడ అందిస్తున్న విద్యాబోధన, వార్షిక పరీక్షల ఫలితాల గురించి వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరండంటూ చేస్తున్న ప్రచారానికి మంచి స్పందన కూడా వస్తోంది. ఈ క్రమంలో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే ప్రగతినగర్ పాఠశాలలో అడ్మిషన్ల కోసం వెళితే.. లేదంటూ తిప్పి పంపిస్తుండడం విస్మయానికి గురిచేస్తోంది. ఇప్పటికే విద్యార్థుల సంఖ్య పెరిగిపోయిందని, సరిపడా ఉపాధ్యాయులు లేరని, వేరే పాఠశాలకు వెళ్లాల్సిందిగా ఉచిత సలహా పడేస్తున్నారు. ప్రగతినగర్‌లో ఉండే విద్యార్థినులు ఎక్కడో నిజాంపేట, బాచుపల్లికి వెళ్లి చదువుకోవాలంటే నానా అవస్థలు పడాల్సిన విషయం తెలియనిది కాదు. కానీ ఇక్కడి ఉపాధ్యాయులు మాత్రం అడ్మిషన్లు ఇవ్వడం లేదంటూ తేలిగ్గా చెప్పేస్తుండడంతో ఏమిచేయాలో పాలుపోని పరిస్థితిలో తల్లిదండ్రులు ఉన్నారు. వేలకు వేలు చెల్లించి ప్రైవేటు బడుల్లో చేర్చలేని ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలల్లో సీటు దొరుకుతుందేమోనని ఆశగా వస్తే అక్కడ వారికి చేదు అనుభవమే ఎదురవుతుండడంతో నిరాశకు లోనవుతున్నారు.

**ఉన్నతాధికారులూ జర పట్టించుకోండి..!**

అడ్మిషన్ కోసం వస్తే లేదంటూ తిప్పి పంపిస్తుండడంపై ఉన్నతాధికారులు దృష్టిసారించాలంటూ పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో వేలకు వేలు పోసి చదివించుకోలేని తమలాంటి వారికి ప్రభుత్వ పాఠశాలలే దిక్కు. అలాంటప్పుడు ఎంతమందికి అడ్మిషన్ కావాలన్నా ఇచ్చే పరిస్థితిలో పాఠశాలలు ఉండాలి. ప్రైవేటు పాఠశాలలేమో అడ్మిషన్ల కోసం ఎర్ర తివాచీ పరుస్తుంటే, ప్రభుత్వ పాఠశాలలకు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు కల్పించకపోవడంపై దృష్టిసారించి సామాన్య, మధ్యతరగతి కుటుంబాల పిల్లలను చేర్పించుకునేవిధంగా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజలందరూ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
### - బండ్లగూడ కమిషనర్ శరత్‌చంద్ర



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో తడి,పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, జూన్ 25 ప్రభాతవార్త :** ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమీషనర్ బి.శరత్ చంద్ర పేర్కొన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని 17.వ,డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో ఆయన పర్యటించి తడి,పొడి,హానికరమైన చెత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శరత్‌చంద్ర మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైందని, ప్రజలు చెత్త నిలువ ఉండకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడ చెత్త, నీరు నిలువ ఉంటే అక్కడే మనకు అనారోగ్యంను కలిగించే దోమలు, ఈగలు, బ్యాక్టీరియాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఇళ్లలోని చెత్తను ఎత్తి రోడ్లపై వేయడం నేరమని, ఇళ్ల ముందుకు వచ్చే ఆటోల్లోనే చెత్తను వేయాలని పేర్కొన్నారు. మహిళలు తడి,పొడి,హానికరమైన చెత్తలను ఇళ్లలోనే వేరు చేసి వేయడం అలవాటు చేసుకోవాలన్నారు. తడి చెత్త నుంచి సేంద్రీయ ఎరువును తయారు చేయడంను మా నిపుణులు నేర్పిస్తారన్నారు. శానిటేషన్ సిబ్బంది ప్రతి రోజు రోడ్లు, ఓపెన్ ప్లాట్లలో చెత్త ఉండకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఎక్కడైనా చెత్త నిలువ ఉంటే ప్రజలు నేరుగా మున్సిపల్ కార్యాలయంకు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు. తాజా ఆహార పదార్థాలనే తీసుకోవాలని, బలవర్ధకమైన ఆహారంను తీసుకోవాలని, సీజనల్ పళ్లను తినాలని, సేంద్రీయ ఎరువులతో పండించిన ధాన్యంను వండుకొని తినడం వలన చాలా వరకు రోగాలు దూరం అవతాయన్నారు. హోటళ్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల వద్ద లభించే బయటి ఫుడ్ తినడం మానేస్తే 50.శాతం రోగాలకు దూరం అవుతామని, పరిశుభ్రతను పాటించి ఇంటి భోజనం చేస్తే 80.శాతం రోగాలు మన దరికి చేరవన్నారు. ప్రజలంతా పరిశుభ్రతను పాటించాలని కమీషనర్ శరత్‌చంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు శానిటేషన్ సిబ్బంది, వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రేపు అంగరంగ వైభవంగా జగన్నాథుని రథయాత్ర

**సైఫాబాద్, జూన్ 25 ప్రభాతవార్త:**




వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహాశృంగదాస్

అత్యంత శుభకరమైన ఆధ్యాత్మిక ఉత్తేజకరమైన వేడుక విశ్వప్రభువు జగన్నాథుని రథయాత్ర అంగరంగ వైభవంగా ఈ నెల 27వ తేదీన అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) కుకట్‌పల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఇస్కాన్ కుకట్‌పల్లి అధ్యక్షుడు ప్రభుజీ మహాశృంగదాస్ తెలిపారు. ప్రతి ఏడాది దివ్యమైన పండుగగా జగన్నాథ రథయాత్ర ప్రపంచమంతట నిర్వహించబడుతుందని ఆయన చెప్పారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అగర్వాల్ సమాజ్ మాజీ అధ్యక్షుడు అంజనీకుమార్ అగర్వాల్, తెలంగాణ గుజరాతి సమాజ్ అధ్యక్షుడు జస్మాత్ పటేల్, ఇస్కాన్ కుకట్‌పల్లి సమన్వయ కర్త ఎం.శ్రీవాణి, ఇస్కాన్ రష్యా ప్రతినిధి ఒక్సానాలతో కలిసి దాస్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ రథయాత్ర హైదర్‌నగర్‌లోని మైసమ్మ ఆలయం నుంచి 27న మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమై నిజాంపేట, జెఎన్‌టియు, కెపిహెచ్‌బి, వివేకానందనగర్, బాలానగర్, మెట్రో స్టేషన్ మీదగా రాత్రి 8 గంటలకు మెట్రో గార్డెన్ వద్ద భక్తుల మహా ప్రసాద వితరణతో ముగుస్తుందన్నారు. లక్షమందికిపైగా భక్తులకు ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొంటారని చెప్పారు. అంజనీకుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ జగన్నాథుని రథయాత్ర ముగింపు అనంతరం సికింద్రాబాద్ బాలంరాయి క్లాసిక్ గార్డెన్‌లో కోలాటం, గర్బ నృత్యాలు, భజనలు, కీర్తనలు జగన్నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించడబడతాయని వివరించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీజగన్నాథుని కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## భక్తిశ్రద్ధలతో గోల్కొండ కోట మెట్లకు బొట్లు



గోల్కొండ కోట మెట్లకు కుంకుమ, పసుపు పెడుతున్న మహిళలు

**మెహదీపట్నం, జూన్ 25, ప్రభాతవార్త :** గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు నేడు ప్రారంభమవుతున్నాయి. దీంతో బుధవారం మహిళా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కోట మెట్లకు కుంకుమ, పసుపుతో బొట్లు పెట్టారు. బోనాల ఉత్సవాలకు ఒకరోజు ముందు కుంకుమ, పసుపు కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోటపై కొలువుదీరిన అమ్మవారికి అభిషేకం నిర్వహించి ఒడిబియ్యం పోశారు. అనంతరం దేవాలయ ఈవో వసంత చేతుల మీదుగా మహిళా భక్తులకు బ్లౌజెస్ అందజేశారు.

## పివిఎన్ఆర్ ఫ్లైఓవర్‌పై కారుకు మంటలు

**హైదరాబాద్, జూన్25, ప్రభాతవార్త:** మోహిదిపట్నం పీవీ.నర్సింహారావు ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్‌పై నడుసున్న కారులో నుంచి బుధవారం పొగలువచ్చి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమై కారు నుంచి దిగడంతో ప్రాణపాయం తప్పింది. ఆ దారిలో రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో వైరల్ అయింది. పోలీసులకు సైతం సమాచారం అందించారు. అగ్నిమాపకసిబ్బందితో కలిసి ఫ్లైఓవర్‌పైకి చేరి మంటలను అదుపుచేశారు. అయితే కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ క్రమంలో రాకపోకలు సాగించే వాహనాలతో రెండుకిలోమీటర్ల ట్రాఫిక్‌జాం ఏర్పడింది. ఇంజిన్ లోపాలతో మంటలొచ్చి మెత్తటి సీటుకు అంటుకొని ఉండొచ్చని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ విదేశీ సిగరెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**హైదరాబాద్, జూన్25, ప్రభాతవార్త:** అక్రమంగా విదేశీ సిగరెట్లను విక్రయిస్తున్న నిందితుడు మనోహర్‌సింగ్‌ను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీం అరెస్ట్ చేసింది. అఫ్జల్‌గంజ్ పోలీసులతో కలిసి దాడులు చేయడంతో అక్రమ సిగరెట్ల వ్యాపారం బయటపడింది. అతను వద్ద నుంచి రూ.7లక్షల విలువైన వివిధ కంపెనీల భారీగా సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం డీసీపీ వైవీఎస్ సుధీంద్ర తెలిపిన వివరాల ప్రకారం అఫ్జల్‌గంజ్‌కు చెందిన మనోహర్‌సింగ్ (27) సిగరేట్ లైటర్ అమ్మకాల బిజినెస్ నిర్వహిస్తున్నాడు. అయితే సమీపంలోని పాన్‌షాపుల్లో లైటర్లను అమ్మేవాడు. ఈ క్రమంలో సులభంగా డబ్బులు సంపాదించాలని విదేశీ సిగరేట్ల వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఎలాంటి పన్నులు లేకుండా అక్రమ మార్గంలో తరలించి అధిక ధరలకు విక్రయించాలని పథకాన్ని రూపొందించాడు. దీంతో ఢీల్లీలో తక్కువ ధరలకు ఆయా కంపెనీల విదేశీ సిగరేట్లు కొనుగోలు చేసి ప్రైవేటు వాహనాలలో తరలించి నగరంలో పాన్‌షాప్‌లకు అధిక ధరకు అమ్మి లాభాలు పొందుతున్నాడు. విదేశీ సిగరేట్లపై సరైన ప్యాకేజ్, ఎలాంటి లేబుళ్లు ఉండవని సుధీంద్ర పేర్కొన్నారు. మరింత లోతుగా విచారించేందుకు నిందితుడితో పాటు అక్రమంగా తరలించిన ఎల్అండ్ఎం, మాండ్,విన్, బ్లాక్, ఎస్సె తదితర విదేశీ సిగరేట్లను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## నవంబరులో వివాహం..అంతలోనే విషాదం
### - సాఫ్ట్‌వేర్‌ఉద్యోగి ఆత్మహత్య

**హైదరాబాద్, జూన్25, ప్రభాతవార్త:** నెలల్లో వివాహం కావాల్సిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హాపీజ్‌పేటకు చెందిన అనిల్ అమిత్ చౌడ (30) తల్లిదండ్రులతో కలిసి నివాసం ఉంటున్నాడు. స్థానికంగా ఉన్న ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే అతనికి ఇటీవల ఓ యువతితో నిశ్చితార్థం జరిగింది. ఈ ఏడాది నవంబర్‌లో వారి వివాహం జరిపించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.మంగళవారం రాత్రి గదిలోకి వెళ్లి బయటకు రాకపోవడంతో తల్లిదండ్రులకు అనుమానం వచ్చి తలుపు తట్టడంతో సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. పని ఒత్తిడి, వివిధ సమస్యలతో తమ కుమారుడు ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అనిల్ తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# టి.బి వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టండి

-జిల్లా వ్యాప్తంగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలి
-వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన దాసరి, డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి తదితరులు

**హైదరాబాద్,జూన్ 25,ప్రభాతవార్త:** జిల్లాలో టి.బి వ్యాధి నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో టీబీవ్యాధి నిర్మూలన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభియాన్ తెలంగాణలో జూన్ రెండవ తేదీన ప్రారంభమైందని హైదరాబాద్ జిల్లాను టీబీ రహితంగా ఉంచాలని ఆదిశగా అధికారులు జూన్ 26 తేదీ నుండి 100 రోజులపాటు మూడు వేలఎక్స్‌రే స్క్రీనింగ్‌లు చేపట్టి వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. టిబి ప్రాణాంతకమైన వ్యాధి కాదని చికిత్స ద్వారా నయమే వ్యాధి అన్నారు. వ్యాధిగ్రస్తులకు మంచి ఆహార పోషకాలు అందించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యశ్రీ, పీహెచ్సీలు, బస్తీ దావఖానాలు, అన్ని ఆరోగ్య శిబిరాలు పరస్పర సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.వర్షాకాలం కావడంతో డెంగ్యూ మలేరియా ఇతర వ్యాధులు ప్రబలకుండా అన్ని ఆసుపత్రులలో మందుల నిల్వ ఉంచాలని అలాగే వైద్యాధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలని, విధులలో సమయాపాలన పాటించాలనిఆదేశించారు. ఆహార సరఫరా చేసే కాంట్రాక్టర్లు ఆహార పదార్థాలు సమయానికి అందించకపోతే చర్యలు తీసుకోవాలని అలాగే అట్టి స్థానంలో కొత్త టెండర్లు పిలవాలని సూచించారు. ఆర్‌బిఎస్‌కే వానాల ద్వారా టీబీ పేషెంట్లకు మొబలైస్ చేసి అవగాహన కల్పించాలని అలాగే ఆరోగ్యశ్రీ ఎం ప్యానల్ మెంట్ ఉన్న ఆసుపత్రులలో ఎక్స్రే స్క్రీనింగ్ చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్.వెంకటి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ చర్ల దేవి, డిసిహెచ్ ఎస్ సూర్య సాయి,వివిధ ఆసుపత్రులు సూరిండెంట్‌లు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, జూన్ 25 ప్రభాతవార్తః**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం మోండా డివిజన్‌లోని బండిమెట్, సెకండ్ బజార్, మారుతి వీధి, సజన్‌లాల్ స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పలు ప్రాంతాలలో మంజూరైన అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. మరికొన్ని ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేను కోరగా, వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో పలు ప్రాంతాలలో పర్యటించినట్లు తెలిపారు. వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.



డివిజన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డీసీ డాకు నాయక్, ఈఈ సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు, నాయకులు దుర్గాప్రసాద్, మోండా డివిజన్ ఆకుల హరికృష్ణ, తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, మహేష్ యాదవ్, సత్యనారాయణ, జయరాజ్, మహేందర్ పాల్గొన్నారు.

# గంజాయి విక్రేత అరెస్టు..45 కిలోల గంజాయి స్వాధీనం

**సైదాబాద్, జూన్ 25 ప్రభాతవార్త:** కారులో గంజాయిని తరలిస్తున్న నిందితుడిని ఐఎస్ సదన్ పోలీసులు, సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి నిందితుడి నుంచి రూ.11,25,000వేల విలువైన 45 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సంతోష్ నగర్ ఏసిపి సుఖ్‌దేవ్ సింగ్ బుధవారం ఐఎస్ సదన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, డిఐ ఎన్.సైదయ్య, టాస్క్‌ఫోర్స్ టీం ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదబాబుతో కలిసి దీనికి సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. యాదాద్రి జిల్లా పెద్ద కందుకూరుకు చెందిన జనపాల హరికృష్ణ అలియాస్ జనపాల హరి కిషన్(28) వృత్తి రీత్యా కారు డ్రైవర్. పాత వెర్నా కారును కొనుగోలు చేసి క్యాబ్‌గా నడిపిస్తున్నాడు. హరి కిషన్‌కు మహబూబాబాద్ అంబేద్కర్ కాలనీకి చెందిన తన చిన్ననాటి స్నేహితుడు తునం అరవింద్‌తో మంచి సాన్నిహిత్యం ఉంది. గంజాయి విక్రేత అయిన అరవింద్, గంజాయిని రవాణా చేయడం వల్ల తేలికగా డబ్బు సంపాదించవచ్చని హరికిషన్‌కు చెబుతాడు. పథకంలో భాగంగా ఇద్దరు కలసి వెర్నా కారులో ఒడిషాలోని కలిమెలకు వెళ్లి అక్కడ శరత్‌కుమార్ అనే అతన్ని కలిసి 45 కిలోల గంజాయిని కొనుగోలు చేసి తిరిగి మహబూబాబాద్‌కు బయలు దేరారు. అయితే సకాలంలో గంజాయిని కొనుగోలు చేసే వారు దొరకక పోవడంతో గంజాయిని హరికిషన్ ఇంట్లోనే భద్రపరుస్తారు. కొనుగోలు దారు దొరికాదని, గంజాయిని నగరంలోని మంగళ్‌హాట్ ప్రాంతానికి తీసుకురావాలని అరవింద్ చెప్పడంతో కారులో గంజాయిని తీసుకుని హరికిషన్ పెద్ద కందుకూరు నుంచి నగరానికి బయలుదేరాడు. ఐఎస్ సదన్ చౌరస్తాలో కారును సోదా చేసిన చేసిన పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడు హరికిషన్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.ఇతర నిందితులు శరత్ కుమార్, తునం అరవింద్‌లో పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసిపి సుఖ్‌దేవ్ సింగ్

### బుర్హానీ కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



కాలనీ వాసులుతో ఎమ్మెల్యే

**అల్వాల్, జూన్ 25 ప్రభాతవార్త:** మొహ్రం పండుగను పురస్కరించుకుని ఆర్టీసీ కాలనీలోని బోర్హానీ కాలనీని బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంద్శించారు. విద్యుత్ ఇతర శాఖలకు చెందిన అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే చర్చించారు. ప్రభుత్వం పరంగా మోహ్రం పండుగకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆయన సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు డోలి రేమష్, అనీల్ కిషోర్, ప్రభాకర్, మోసిన్, విజయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### మొహర్రం ఊరేగింపు సందర్బంగా ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేయాలి



రాష్ట్ర అగ్నిమాపక శాఖ డిజి వై.నాగిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మాజీ బిజెపి మైనార్టీ మోర్చ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

**చార్మినార్, జూన్ 25 ప్రభాతవార్త :** మొహర్రం ఊరేగింపు సందర్బంగా పాతబస్తీలో ఎటువంటి సంఘటనలు జరగకుండ ముందు జాగ్రత్తగా ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ వై.నాగిరెడ్డిని కలిసి మాజీ బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ వినతి పత్రం అందజేశారు. వచ్చే నెల 6వ తేదీన పాతనగరంలో మొహర్రం ఊరేగింపు జరుగుతుందని, ఊరేగింపు సందర్బంగా బిబికాఆలం, దారు ఫిఫా, చార్మినార్, చాధర్ఘాట్ ప్రాంతాలలో ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేయాలని ఆయన తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ డిజి వై.నాగిరెడ్డికి అంద జేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్బంగా మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ మాట్లాడుతూ పాతబస్తీలో ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేయాలని డిజి నాగిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారని తెలిపారు. పాతబస్తీలో అన్ని వసతులు కల్పించాలని కోరుతూ జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖల అధికారులకు వినతి పత్రాలు అందజేయటం జరిగిందని ఆయన తెలియజేశారు.

## రోడ్డు వెడల్పు చేయాలి: ఎమ్మెల్యే



జోనల్ కమీషనర్తో కలిసి పాదయాత్ర ఎమ్మెల్యే మీర్ జుల్ఫకర్ అలీ, కార్పొరేటర్ సున్నం

**బేగంబజార్, జూన్ 25ప్రభాతవార్త:** పెరుగుతున్న జనాభా అనుగుణంగా రోడ్లు వెడల్పు పనులను వేగవంతం చేయాలని చార్మినార్ శాసనసభ్యులు మీర్ జుల్ఫకర్ అలీ అన్నారు. కార్పొరేటర్ సున్నం రాజ్మోహన్, జోనల్ కమీషనర్, డిప్యూటి కమీషనర్, ప్రాజెక్టు ఇఇ, టౌన్ప్లానింగ్ అధికారులతో కలిసి దూద్బౌలి, హుస్సేనీ అలం, బారాగల్లీ, పేట్లబుర్జు పాదయాత్ర చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న రోడ్డు వెడల్పు పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టాలన్నారు.

## బొల్లి మచ్చలపై సదస్సు నిర్వహించిన వైద్యులు



బొల్లి మచ్చలపై నివారణపై ర్యాలీ నిర్వహించిన ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది

**అఫ్జల్గంజ్, జూన్ 25ప్రభాతవార్త:** అంతర్జాతీయ బొల్లి మచ్చల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకునిబుధవారం ఉస్మానియా ఆసుపత్రి చర్మవ్యాధుల ఆద్వర్యంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఉద్యోగులు కలిసిఆసుపత్రి ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. ఉస్మానియా ఆసుపత్రి సమా వేశ మందిరంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఉద్యోగులతో కలిసి మచ్చల నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ రాకేష్సాహయ్, ఉస్మానియా ఆసుపత్రి చర్మవ్యాధులవిభాగం అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ భూమేష్ కుమార్, సుధీర్, అరుణ , తెలంగాణస్టేట్ మెడికల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఆర్.ఎం.ఓ జయకృష్ణ, కవితలతోపాటు వివిధ విభాగాలకు చెందిన వైద్యనిపుణులు పాల్గొన్నారు.

### తెలంగాణలో డ్రగ్స్ ఫ్రీ కోసం 100 రోజులు మహోద్యమం



వాల్పోస్టర్ను ఆవిష్కరిస్తున్న శివప్రసాద్, సోమనాథం

**సైఫాబాద్, జూన్ 25 ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు బానిస అవుతున్న యువతకు, విద్యార్థు లకు రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకై 100 రోజులపాటు అన్ని విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలకై మహోద్యమం నిర్వహిస్తున్నామని విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు టి.కె.శివప్రసాద్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డిఎస్పి సోమనాథం, పలువురు విద్యార్థులతో కలిసి ఆయన బుధవారం బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాల్పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. డ్రగ్స్ వల్ల యువత, విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతున్నదని, ఆనేక విధాలుగా ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ సాధించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబరు 7న ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో ముగుస్తుందని, ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సమావేశంలో విద్యార్థులు పవన్, రాము, రాజేష్, విష్ణు, వెంకట్, భాస్కర్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ లక్ష్యసాధన దిశగా ఆర్బీవోఎల్

**-గ్యాస్ కంపెనీలకు**
**రూ.3 కోట్ల లీటర్ల ఇథనాల్ ఆర్డర్లు**
**-పెట్రోలులో 20 శాతం కలిపి విక్రయాలు**
**-విమాన ఇంధనానికీ ఇథనాల్**
**అందజేస్తాం : సీఈఓ శ్రీనివాస్రెడ్డి**



మీడియాతో మాట్లాడుతున్న సీఈవో శ్రీనివాస్రెడ్డి.



ఆర్బీవోఎల్ కంపెనీ.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 25, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణకు ఇథనాల్ ఉత్పత్తులు పెంపొందిస్తున్నామని ర్యాడికల్ బయో ఆర్గానిక్ లిమిటెడ్ (ఆర్బీవోఎల్) ముఖ్య కార్యనిర్వహణాధికారి బుయ్యని శ్రీనివాస్రెడ్డి తెలిపారు. 2025 నాటికల్లా పెట్రోలులో 20 శాతం ఇథనాల్ కలిపి వినియోగదారులకు అందజేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. తమ సంస్థ ఆరు నెలల వ్యవధిలోనే అనుకున్న లక్ష్యం కంటే రెట్టింపు స్థాయిలో ఉత్పత్తులు చేపట్టి మార్కెట్లో పటిష్టమంతంగా నిలిచామని గుర్తు చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా జక్కేపల్లి వద్ద గల ఆర్బీవోఎల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఈవో శ్రీనివాస్రెడ్డి పలు అంశాలను వెల్లడించారు. బయో ఇంధనంగా పిలువబడే ఇథనాల్ తయారీకి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 60 భారీ కంపెనీలు ఇథనాల్ ఉత్పత్తులు చేపడుతున్నాయని, అందులో తమ సంస్థ కూడా కీలకపాత్ర పోషించడం గర్వకారణంగా ఉందన్నారు. 2010లో ప్రారంభించిన ఆర్బీవోఎల్ రోజుకు 60 వేల లీటర్ల సామర్థ్యంతో ఈఎన్ఏ ఉత్పత్తులు చేపట్టామని వెల్లడించారు. 2020 నాటికల్లా 90 వేల లీటర్ల సామర్థ్యానికి చేరుకున్నామని తెలిపారు. 2022 నుంచి ఆర్బీవోఎల్ రెండో ప్లాంటు కూడా ప్రారంభించి రోజుకు 2 లక్షల లీటర్ల ఉత్పత్తులకు పెంచామని తెలిపారు. అందులో 1.10 లక్షల లీటర్ల ఇథనాల్, 90 వేల లీటర్ల ఈఎన్ఏ తయారు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే పలు గ్యాస్ కంపెనీలు సంస్థతో ఒప్పందం కుదర్చుకొని ఏటా 3 కోట్ల లీటర్ల ఇథనాల్ కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. గ్యాస్ కంపెనీలలో ప్రధానంగా హెచ్పీసీఎల్, బీపీసీఎల్, ఐవోసీఎల్, ఎంఆర్పీఎల్ ఒప్పందం కుదుర్చుకొని యేటా 3 కోట్ల లీటర్ల ఇథనాల్ ఆర్డర్లు ఇచ్చాయని వివరించారు. విద్యుత్ వినియోగం కూడా గతంతో పోల్చుకుంటే సగానికి సగం తగ్గించామని, ప్రస్తుతం 3 మెగావాట్లు మాత్రమే వినియోగిస్తున్నామని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల ఆయిల్ కంపెనీలు ఆర్డర్లు ఇవ్వడంతో రెట్టింపుస్థాయిలో ఉత్పత్తులు చేపట్టామని తెలిపారు. గల్ఫ్ దేశాల నుంచి ముడిచమురు దిగుమతి చేసుకుంటూ ప్రపంచంలో మనదేశం మూడో స్థానంలో నిలిచినట్లు ఆయన గుర్తు చేశారు. విదేశాల నుంచి చమురు దిగుమతుల వల్ల అధిక ఖర్చు ఏర్పడి ప్రజలపై భారం పడుతుందన్నారు. విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయాలన్న లక్ష్యంగా ఇథనాల్ ఉత్పత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం లభిస్తోందని తెలిపారు. తద్వారా యేటా రూ.50 వేల కోట్ల వరకు ఆదా చేసుకునే అవకాశం లభించిందని ఆయన వివరించారు. ఈఎన్ఏ, ఇథనాల్ ద్వారా ప్రభుత్వానికి మంచి ఆదాయం వస్తుందనీ..ఆయన ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. చమురు, ఆల్కహాల్, ఫార్మా కంపెనీలు కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. ఇథనాల్ కలిపి వాహనాలను నడుపుడం వల్ల ఎలాంటి పర్యావరణ ముప్పు కలుగదని తెలిపారు. చమురు ఎంతగా నిలిచిపోతే మన దేశ ఆర్థిక వ్యవస్థకు అంతగా మేలు జరుగుతుందన్నారు. ఆర్బీవోఎల్ రూ.250 కోట్ల నుంచి రూ.450 కోట్ల టర్నోవర్కు చేరుకుందని వెల్లడించారు. సీఎస్ఆర్ నిధుల కింద ప్రతినెలా రూ.2 లక్షల చొప్పున రక్షణశాఖకు అందజేస్తున్నామని తెలిపారు. గత రెండు మాసాల నుంచి రక్షణశాఖకు అందజేస్తున్నట్లు చెప్పారు. లోగడ తాండూరు నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు సీఎస్ఆర్ నిధులు కేటాయించామని వివరించారు. రాబోయే రోజుల్లో విమానాల ఇంధనానికి కూడా ఇథనాల్ సరఫరా చేస్తామని సీఈవో శ్రీనివాస్రెడ్డి వెల్లడించారు. ఏ కంపెనీలు ముందుకు వచ్చి ఆర్డర్లు ఇచ్చినా ఉత్పత్తులను మరింత వేగమంతం చేస్తామని వివరించారు.

## రాజేంద్రనగర్ డివిజన్ నాయి బ్రాహ్మణ నూతన కమిటీ ఏర్పాటు



**అత్తాపూర్ జూన్ 25 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ డివిజన్ నాయి బ్రాహ్మణ నూతన కమిటీని రాజేంద్రనగర్ దుకాణం యజమానులు నాయి బ్రాహ్మణ రాష్ట్ర ప్రెసిడెంట్ పాలవ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ప్రెసిడెంట్ రాఘవేందర్ నాయిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయి యూత్ ప్రెసిడెంట్గా గోపాల్ ,నవీన్లను ప్రధాన కార్యదర్శి, వెంకటేష్ నాయి , మహేష్ నాయి, కోశాధికారి వెంకట్ నాయి, ఉదయ్ కుమార్ నాయి, సలహాదారులు సీనియర్ రాజన్న నాయి, రమేష్ నాయి, జాంగిర్ అన్న నాయి , సురేష్ నా యిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నాయి బ్రాహ్మణులు ఎకతాటిపై తమ సమస్యల పరిష్కారానికి పోరాడాలని సూచించారు. ఏకమై నాయి బ్రాహ్మ సంబంధించిన వివిధ కార్యక్రమంలో ముందుండి నడిపిస్తామని తెలిపారు.

### శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసులతో సహకరించాలి: ఎసిపి యాదగిరి



సమావేశంలో ప్రసంగిస్తున్న గాంధీనగర్ ఏసీపీ యాదగిరి

**ముషీరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజలు కూడా పోలీసులతో సహకరించాలని గాంధీనగర్ ఏసీపీ ఏ.యాదగిరి కోరారు. బుధవారం సాయంత్రం లోయర్ ట్యాంక్బండ్ పైనున్న జగదీష్ మందిర్ లో దోమలగూడ పోలీస్స్టేషన్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఏసీపీ మాట్లాడుతూ వీధి వ్యాపారులు సమయపాలన పాటిస్తూ ఉండాలని, ప్రతి రోజూ నిర్దిష్ట సమయంలో తమ దుకాణాలను మూసివేస్తూ ఉండాలని, అర్ధరాత్రి వరకు దుకాణాలను తెరిచి ఉంచవద్దని సూచించారు. ట్యాంక్బండ్పై ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, దుకాణదారులు కూడా పోలీసులకు సహకరించాలని సూచించారు. సమావేశంలో దోమలగూడ ఎస్హెచ్ఓ డి.శ్రీనివాసరెడ్డి, సెక్టర్ ఎస్ఐ కే.శ్రీనివాసరెడ్డి, ట్యాంక్ బండ్ స్ట్రీట్ వెండర్స్ అండ్ హాకర్స్ అసోసి యేషన్ సభ్యులు రమేష్రాం, శంకర్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నేత మహ్మద్ సర్దార్ కుటుంబానికి అండగా నిలుస్తాం



బోరబండలో ఇటీవల మృతి చెందిన సర్దార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాగంటి సునీత గోపినాథ్.

**యూసుఫ్గూడ, జూన్ 25, ప్రభాతవార్త :** కాంగ్రెస్ నాయకుల వేధింపులకు ఆత్మహత్య చేసుకున్న బీఆర్ఎస్ మైనార్టీ నేత మహ్మద్ సర్దార్ కుటుంబాన్ని దివంగత ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్ సతీమణి మాగంటి సునీత పరామర్శించారు. అదేవిధంగా దివంగత ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్ , మహ్మద్ సర్దార్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్దార్ కుటుంబ సభ్యులకు పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.

## యువత దేశానికి మూల స్తంభం

**చిక్కడపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:** పాన్ ఇండియన్ సామాజిక సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో పయనీర్ జాతీయ అవార్డ్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు రొయ్యూరు శేషసాయి పాల్గొని జాతీయ అవార్డులను అందించి గౌరవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశానికి మూల స్తంభం అని, ఏ దేశమైనా ఏ ప్రాంతమైన యువత అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తేనే ఆ దేశం ప్రగతి పథంలో నడుస్తుందని ఉద్బోధించారు. సమాజం బాగుంటేనే దేశం ప్రగతి పదములో పయనిస్తుందని అందుకు సేవారంగం లోని వారు ముందుకు వచ్చి కీలకపాత్ర వహించాలని, సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. విభిన్న రంగాలలో విశేషంగా కృషి చేసిన 20 మంది యువతీ యువకులకు ప్రతిభవంతులకు పైనీర్ జాతీయ అవార్డు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకుడు పాల్గొనగా అద్దంకి రాజా సభకు అధ్యక్షుడు చిలుమల బాల రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

### ఆత్మీయల పేరిట పురస్కారాలు సంస్కారానికి నిదర్శనం

-ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి



సాహితీ పురస్కారాలను ప్రదానం చేస్తున్న ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

**చిక్కడపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:** వ్యక్తులకు అత్యంత ఆత్మీయులు లోకం విడిచి వెళ్ళినపుడు వారి పేరిట ప్రతిభావంతులకు ఇచ్చే పురస్కారాలు వారి సంస్కారానికి నిదర్శనం అని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదికపై కళా పోషకుడు గుదిబండి వెంకట రెడ్డి అధ్యక్షతన సాహితీ కిరణం పత్రిక పదహారవ వార్షికోత్సవం సందర్భంగా పి.కమలా కేసరి నెలకొల్పిన డాక్టర్ పింగళి జనార్ధన రావు సాహితీ పురస్కారం కవి సత్య ప్రసాద్కు ఎస్ శంకర్ నెలకొల్పిన ఎస్ నర్సయ్య సాహితీ పురస్కారం, కవి రఘువీర్ ప్రతాప్ కి, ఎస్ బాలమ్మ స్మారక సాహితీ పురస్కారం మాధవి కి, జి సీతా రామారావు నెలకొల్పిన జి చెంచురామారావు సాహితీ పురస్కారం కవి రఘుశ్రీ కి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రమణ బహుకరించి ప్రసంగించారు. పత్రిక నడపటం సులువు కాదని ప్రత్యేకం గా తెలుగు లో సాహిత్య పత్రిక నిర్వహించటం కత్తి మీద సాము అన్నారు. పొత్తూరి సుబ్బారావు ఎన్నో ఆటుపోట్లు తట్టుకుంటూ పదహారు ఏళ్లగా నిరాటకంగా సాహిత్య కిరణం నిర్వహించటం విశేషం అని అభినందించారు. కళా పోషకుడు జి వెంకట రెడ్డి అధ్యక్షత వహించిన సభలో గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి, నేటి నిజం సంపాదకుడు బైస దేవ దాసు రచయిత్రి రాజ్య శ్రీ తదితరులు పాల్గొనగా సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు స్వాగతం పలకగా కవి పెద్దూరి వెంకట దాసు కార్యక్రమ నిర్వహణ చేశారు

## స్పోర్ట్స్ పాలసీ ఆమోదించడం హర్షణీయం

-క్రీడామంత్రికి కృతజ్ఞతలు తెలిపిన శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి



మంత్రి శ్రీహరికి మొక్కను ఇచ్చి ధన్యవాదాలు తెలుపుతున్న శివసేనారెడ్డి

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా విధానము ఆమోదించినందుకు యావత్తు తెలంగాణ క్రీడా కారుల తరపున హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. ఈమేరకు బుధవారంసచివాలయంలో మక్తల్ నియోజకవర్గం, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి విచ్చేసిన వివిధ గ్రామీణ క్రీడా సంఘాల ప్రతినిధులతో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే దిశగా పతకాలుసాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడమే కాకుండా పతకాలు సాధించే విధంగా విధానం రూపొందించబడడం హర్షనీయమన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన క్రీడా విధానం రూపొందించి ఆమోదించినందుకు సీఎం రేవంత్ రెడ్డి యావత్తు తెలంగాణ క్రీడా సమాజం ధన్యవాదాలు తెలియజేస్తుందని అన్నారు. సీఎం కప్ తరహా పోటీలు నిర్వహించి గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహం కల్పిస్తామని క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

## బోనాల వేడుకలకు ఆహ్వానం



ఎమ్మెల్యే పద్మారావుగౌడ్కు ఆహ్వానం అందజేస్తున్న దేవాదాయశాఖ అధికారులు

**సికింద్రాబాద్, జూన్ 25 ప్రభాతవార్త:** నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే ఆషాడ మాస బోనాలు వేడుకల్లో పాల్గొనాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ మంత్రి తీగుల్ల పద్మారావు గౌడ్ను ప్రభుత్వ దేవాదాయ శాఖ అధికారులు ఆహ్వానించారు. ఈ మేరకు దేవాదాయ శాఖకు చెందిన అధికారి రాజేష్తో పాటు అధికారుల బృందం పద్మారావు గౌడ్ను మోండా మార్కెట్ లోని ఆయన నివాసంలో కలుసుకొని గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బాల్కంపేట్ బోనాలు వేడుకల ఆహ్వాన పత్రికలను పద్మారావు గౌడ్కు అందించారు.

### కళ్యాణ్నగర్ చౌరస్తాకు పిజెఆర్ నామకరణం చేయాలి

**ముషీరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** వెంగళరావు నగర్ వెళ్లే ప్రధాన రహదారిలోని కళ్యాణ్ నగర్ చౌరస్తాకు పి.జే.ఆర్.చౌరస్తాగా నామకరణం చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం వెంగళరావునగర్లోని మధురానగర్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదోళ్ల దేవుడు, మాజీ సీఎల్పీ నేత దివంగత పి.జనార్ధన్రెడ్డి అని, తెలంగాణ ప్రభుత్వం ఆ మహానుభావుని పేరును గచ్చిబౌలి నుండి కొండాపూర్ వరకు నిర్మించిన ఫ్లైఓవర్కు పెట్టటం అభినందనీయమన్నారు. అదే విధంగా పి.జే.ఆర్. విగ్రహం ఉన్న కళ్యాణ్నగర్ చౌరస్తాకు కూడా పీజేఆర్ చౌరస్తా అని అధికారికంగా నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో వెంగళరావునగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏ.సన్నీగౌడ్, డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ.వి.మల్లేష్గౌడ్, నాగరాజు, భరత్ పాల్గొన్నారు.

### స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**యాచారం జూన్ 23 ప్రభాతవార్త :** యాచారం మండలం అయ్యావారిగూడ గ్రామానికి చెందిన కొప్పు అశోక్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు 2001-2002 పదవ తరగతి బ్యాచ్ తన స్నేహితుడు కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలి పూనుకున్నారు. స్నేహమంటే బ్రతికుండగా చటపటలేసుకొని తిరగడం కాదు స్నేహితులు మరణించిన తర్వాత కూడా తన కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న బాల్యమిత్రులు తమ తో పాటు చదువుకున్న మిత్రులందరికీ కలుపుకొని తోటి స్నేహితుడైన అశోక్ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. భవిష్యత్తులో కూడా అశోక్ పిల్లల చదువుల విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నారని వారికి ధైర్యాన్ని కల్పించారు. తమ బ్యాచ్ లో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా సహాయం చేయడం లో ముందుటామని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

### స్పోర్ట్స్ కాంప్లెక్స్కు జ్యోతిరావు పూలే పేరును పెట్టాలి

**అత్తాపూర్ జూన్ 25 ప్రభాతవార్త :** కాటేదాన్లో ఉన్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జ్యోతిరావు పూలే పేరును పెంటాలని జయంతి ఉత్సవాల కమిటీ మాజీ చైర్మన్ మంత్రి చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం రాజేందర్ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ...కాటేదాన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే మహనీయుల పేరు పెట్టాలని మంత్రి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని పేరు నమకరణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంబల్ల రాజు ,పత్యార నరసింహ, దళిత రత్నం గ్రహీత గొడుగు సంజీవ ,పత్యార రాజు , షాబాద్ రాములు, మల్కారం రాములు, కొత్తపల్లి సంతోష్ కుమార్ ,శివకుమార్, పెండ్యాల జంగయ్య, పెరుమళ్ళ రవి పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**అత్తాపూర్ జూన్ 25 ప్రభాతవార్త :** భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతి పెట్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ 1 అధ్యక్షుడు గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్రమోడీ 11 ఏళ్ల పాలనలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని దేశ ప్రజలు విశ్వస్తున్నారన్నారు. రాబోయే రోజులు తెలంగాణలో బిజెపి జెండా ఎగురడం ఖాయమని కేంద్ర సంక్షేమ పథకాలను పేదలకు వివరించి అందేలా బిజెపి నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్ ,రాజేంద్రనగర్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డిలు హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పొన్నేమోని మల్లేష్ యాదవ్ . జిల్లా సీనియర్ నాయకులు శ్రీధర్ . కొమురన్న చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నార గూడెం మల్లారెడ్డి . జోగి రవి .ఆడికే రాజు . బొమ్మ రాజు నర్సింహ .వెంకట రమణ గుప్తా . సంతు గౌడ్ ,విజయ్ కుమార్.సురేష్ ముదిరాజ్ సుధాకర్.నరోత్తం రెడ్డి. రఘు ముదిరాజ్. భవాని దాస్.ఎడ్లకాడి రాజు స్వామి. రవి.రామారావు.కిరణ్. యాదగిరి. వినయ్.నర్సింహ.పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### చిన్నారులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయాలి : శ్రీధర్

**కంటోన్మెంట్, జూన్ 25 ప్రభాతవార్త:** చిన్నారులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించేందుకు సిస్టర్లు, ఆశా వర్గర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి ఉబ్బాల శ్రీధర్ తెలిపారు. బుధవారం తుకారాంగేట్లోని అడ్డగుట్ట ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించి చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఏ విధంగా వేయిస్తున్నారని నర్సింగ్ సిస్టర్లు, ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించి ఆయా బస్తీలలోని వ్యాధి నిరోధక రికార్డులను ఆయన పరిశీలించారు.

## 42శాతం రిజర్వేషన్ల నిర్ణయంపై బిసి సంఘాల హర్షం



**హైదరాబాద్ జూన్ 25 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీసీ సంఘాలు స్వాగతిస్తున్నాయని బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్, బాలగౌని బాల్ రాజ్ గౌడ్, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సూగూరి దుర్గయ్య, గౌడ్, గౌడ సమన్వయ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్, అయిలి వెంకన్న గౌడ్ తదితర నేతలు పేర్కొన్నారు. బుధవారం చిక్కడపల్లి ఏర్పాటు చేసిన సమావేశం వారు మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లను 42 శాతం 30 రోజులు గడువు కోరిన ప్రభుత్వం, రిజర్వేషన్లపైన పూర్తి స్పష్టతో ప్రభుత్వం ఉందని ఇంకొంచెం గడువు కావాలని, గడువు లోపు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్ ,పిసిసి అధ్యక్షులు, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు,, తక్షణమే సియం రేవంత్ రెడ్డి అఖిల పక్ష నేతలను, బీసీ సంఘాల నాయకులను డిల్లీ తీసుకెళ్లి ప్రధాని నరేంద్ర మోడీనీ ఒప్పించాలి. పార్లమెంటు లో బీసీ బిల్లుకు ఆమోదం పొందేలా చొరవ చూపాలని, బిసిలకు జనాభా దామాష పద్ధతిలో అన్ని రంగాలలో విద్యా, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాలలో సమన్యాయం జరిగే వరకు మా పోరాటం కొన సాగిస్తామని, దీనికి బీజేపీ కేంద్ర మంత్రులు, బండి సంజయ్ ,కిషన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు, ఈటల రాజేందర్, ధర్మ పూరి అరవింద్, ప్రత్యేక చొరవ తీసుకొని ప్రధాని నరేంద్ర మోడీ నీ ఒప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్ గౌడ్, బీసీ రచయితల సం ఘం రాష్ట్ర అధ్యక్షులు బైరూ శేఖర్, ఎంబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్, సీనియర్ బీసీ నాయకులు, బాలగోని వెంకటేష్ గౌడ్ , పోతగాని ఐలెని గౌడ్ పాల్గొన్నారు.